## మునిసిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు విప్ రేగా శంకుస్థాపనలు


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు టౌన్, అక్టోబర్ 8 : మణుగూరు మునిసిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం రాత్రి శంకుస్థాపనలు చేశారు. తొలుత నాయుడుకుంట బండ్‌పై రూ.2కోట్లతో సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ పనులకు శంకుస్థాపన చేశారు. శివలింగాపురం 9వ వార్డులో రూ.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు, శివాలయం ఆలయ అభివృద్ధి పనులకు, గాంధీబొమ్మ సెంటర్ జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూసఫ్, జావేద్‌పాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

సారపాక, అక్టోబర్ 8 : సారపాక ఐటీసీ పీఎస్‌పీడీలోని కల్యాణి కమ్యూనిటీ హాల్‌లో పూర్వ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్రాంత ఉద్యోగులు, కుటుంబసభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పదేళ్ల తర్వాత కలుసుకున్న విశ్రాంత ఉద్యోగులు, కుటుంబసభ్యులు ఒకరినొకరు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. పూర్వ కార్మిక సంఘ నాయకులు పోటు రంగారావు, మారం వెంకటేశ్వరరెడ్డి, గోనె దారుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు నిర్వాహకులను అభినందించారు. ప్రస్తుత యూనియన్ సంఘాల బాధ్యులు శాలువా, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రదీప్ దోబ్లే, సంజయ్‌సింగ్, ఐటీసీ మాజీ ఉన్నతాధికారులు, విశ్రాంత ఉద్యోగ కుటుంబాల వారు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా శ్రీనగర్‌కాలనీ యువకుడి ఎంపిక

పర్ణశాల, అక్టోబర్ 8: ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో టీఎస్‌పీఎస్సీ కింద మండలంలోని శ్రీనగర్‌కాలనీ గ్రామానికి చెందిన పొడుతూరి వరప్రసాద్ అనే యువకుడు ఎంపికయ్యాడు. అతనికి ఉద్యోగం రావడం పట్ల శ్రీనగర్‌కాలనీ గ్రామంలో అందరూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని మొట్టమొదటి పోలీస్ ఉద్యోగాన్ని పొందినందుకు అతనికి గ్రామపెద్దలు, మహిళలు, యూత్ అందరూ అభినందనలు తెలిపారు.

## అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

### ఎమ్మెల్యే రాములునాయక్

### వైరాలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

వైరాటౌన్, అక్టోబర్ 8 : రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని, కులవృత్తులకు, మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే రాములునాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌వీఎస్ గార్డెన్‌లో కులవృత్తులు, మైనారిటీ, కల్యాణలక్ష్మి, గృహలక్ష్మి లబ్ధిదారులకు ఆయన పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు పట్టింపులేనితనంతో కులవృత్తులు కనుమరుగయ్యాయని అన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారికి లక్ష రూపాయల సాయం అందించడం చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. అర్హులందరికీ విడతలవారీగా ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు. ఈ మొత్తాన్ని అవసరం అయిన ముడి సరుకులు కొనుగోలు చేసుకోవాలని, లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ విడతల వారీగా సాయం అందజేస్తామని అన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడమే మన కర్తవ్యం అని అన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


బీసీబంధు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

# రూ.5.83 కోట్ల పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన

ఖమ్మం, అక్టోబర్ 8 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో రూ.5.83 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం శంకుస్థాపనలు చేశారు. 20వ డివిజన్ రామచంద్రయ్యనగర్‌లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 32వ డివిజన్ జహీర్‌పురలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు, సీడీపీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 50వ డివిజన్ మామిళ్లగూడెంలో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.28.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, 57వ డివిజన్ రమణగుట్టలో ఎస్సీకాలనీ హనుమాన్‌నగర్‌లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పువ్వాడ

చేశారు. 7వ డివిజన్ టేకులపల్లి, లక్ష్మీనగర్‌లో ఎస్‌డీఎఫ్, ఎల్ఆర్ఎస్ నిధులు నిధులు రూ.1 కోటితో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 8వ డివిజన్ గోపాలపురంలో ఎల్ఆర్ఎస్, సుడా నిధులు రూ.1.85 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం నగరాభివృద్ధికి తాను తీసుకొచ్చిన నిధులు ఏ నియోజకవర్గంలోనూ రాలేదన్నారు. ఖమ్మం అభివృద్ధికి కొందరు అడ్డుపడాలని చూస్తున్నారని, అటువంటి వారిని పిండిపిండి చేస్తామని హెచ్చరించారు. నగరాభివృద్ధిని అడ్డుకోవడం ఎవ్వరితరం కాదన్నారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డీఈలు నవ్యజ్యోతి, రంగారావు, కార్పొరేటర్లు సరస్వతి రవినాయక్, శరత్, పగడాల నాగరాజు, అబ్బాస్, పరశురాం, దోరేపల్లి రవి, దేవభక్తుని కిశోర్‌బాబు, సురేశ్‌నాయక్, గొల్లపూడి హరికృష్ణ, ఆత్కూరి హనుమాన్, అధికారులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఐటీసీ సాయం అభినందనీయం

- రూ.1.72కోట్ల సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.3.40కోట్లతో నిర్మించిన సీసీ రహదారులు ప్రారంభం
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు


లక్ష్మీపురం వద్ద ఐటీసీ నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ రేగా

సారపాక/బూర్గంపహాడ్, అక్టోబర్ 8 : మండల అభివృద్ధికి ఐటీసీ కర్మాగారం అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఐటీసీ సీఎస్ఆర్ నిధులు రూ.1.72కోట్లతో తాళ్లగొమ్మూరు, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర, లక్ష్మీపురం, వేపలగడ్డ, ముసలిమడుగు, కృష్ణసాగర్ గ్రామాల్లో బస్‌షెల్టర్లు, రెడ్డిపాలెం, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర్‌లలో పబ్లిక్ టాయిలెట్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల అభివృద్ధికి ఐటీసీ ఎంతగానో సహకరిస్తుందని, వరదల సమయంలో ప్రజలకు నిత్యావసరాలు అందించిందని అన్నారు. ఐటీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్‌లకు జడ్పీటీసీ శ్రీలతతో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు.

### గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం..

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో పినపాక నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. బూర్గంపహాడ్ పర్యటనలో భాగంగా అంజనాపురం, వేపలగడ్డ, లక్ష్మీపురం గ్రామాల్లో రూ.3.40కోట్ల విలువైన సీసీ రోడ్లను ప్రారంభించారు. లక్ష్మీపురం నుంచి టేకులచెరువు వరకు రూ.3కోట్లతో సైడ్‌డ్రైన్ ఏర్పాటు చేసి పరిశ్రమలకు వెళ్లే వాహనాలకు, అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు తొలగించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్‌రామ్, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు పుల్లారావు, భూక్యా శ్రావణి, భూక్యా భారతి, సోంపాక నాగమణి, చిన్నబ్బాయి, కుర్సం వెంకటరమణతో పాటు నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, ఆవుల రామాంజిరెడ్డి, బిజ్జం రాఘవరెడ్డి, పాలెం దివాకర్‌రెడ్డి, చిన్నపరెడ్డి, సాబీర్‌పాషా, శ్రీను, బెజ్జంకి కనకాచారి, బాలి శ్రీహరి, లక్ష్మి చైతన్యరెడ్డి, చల్లకోటి పూర్ణ, మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయిస్తా

- చేగొమ్మలో ఎమ్మెల్యే కందాళ హామీ
- రూ.4.90 కోట్ల పనులు ప్రారంభం



కూసుమంచి రూరల్, అక్టోబర్ 8 : అర్హులందరికీ దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి వంటి పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని చేగొమ్మలో రూ.4.10 కోట్లతో చేపట్టనున్న చేగొమ్మ-కొండాపురం బీటీరోడ్డు, చేగొమ్మ పంచాయతీలో రూ.80 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లుకు ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు మంజూరుచేసే ప్రక్రియ సాగుతందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను గెలుచుకుని, మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని, తాను పాలేరులో మరోసారి గెలిచి, ప్రజలకు సేవచేస్తానని అన్నారు. కందాళకు గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం చేగొమ్మలో యాదవుల విజ్ఞప్తిమేరకు గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం అందజేశారు.

**ముత్యాలగూడెంలో... :** అంతకుముందు ముత్యాలగూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే కందాళ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఆర్థికసాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మల్లీడు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసిఫ్ పాషా, సర్పంచ్ రెడ్డిమళ్ల రమణమ్మ, ఎంపీటీసీ ఊడుగు జ్యోతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యం..

తిరుమలాయపాలెం, అక్టోబర్ 8 : రాష్ట్రంలో రైతుల సంక్షేమం, అభివృద్ధికే కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బచ్చోడు తండ వద్ద ఆదివారం రాత్రి భక్తరామదాసు ఎత్తిపోతల పథకం విస్తీర్ణం అనుసందానం పైపులైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజారంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అత్యంత కరువుపీడిత ప్రాంతమైన తిరుమలాయపాలెం లాంటి మండలంలో భక్తరామదాసు ఎత్తిపోతల పథకం నిర్మించి కోనసీమగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఈ పథకాన్ని విస్తరించి మరో 4,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.1.20 కోట్లతో పైపులైన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, సర్పంచ్‌లు బానోత్ భిక్షం, బానాల మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు భాషబోయిన వీరన్న, దేవరం దేవేందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


ఎత్తిపోతల పథకం విస్తరణ పైపులైన్ అనుసంధానం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కందాళ